For advertisements
Call @
9985253306
9440662699


# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 124. పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం,20-10-2023

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015





# మార్పు కనిపిస్తే - అది జగనన్న పాలన...




- **జగనన్న చేదోడు కార్యక్రమంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి**
- **రాష్ట్రవ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయం**
- **అదే రాష్ట్రం.. అదే బడ్జెట్..మారింది కేవలం ముఖ్యమంత్రి మాత్రమే**
- **అప్పట్లో గజదొంగల ముఠా రాష్ట్రాన్ని దోచేసింది**
- **కుప్పంలో ఒక్క పేదవాడికి కూడా చంద్రబాబు స్థలం ఇవ్వలేదు**
- **నవరత్నాల్లోని ప్రతీ ఒక్క కార్యక్రమం ద్వారా నా ఎస్సీలను, నా ఎస్టీలను, నా బీసీలను, నా మైనారిటీలను, నా నిరుపేద వర్గాలను చేయి పట్టుకుని నడిపించగలిగాను**
- **మీ బిడ్డ ప్రభుత్వంలో మీ ఇంటి వద్దకే పౌరసేవలు**
- **మీ బిడ్డ పాలనలో 18 మెడికల్ కాలేజీలు నిర్మాణం**
- **మీ బిడ్డ నమ్ముకుంది కేవలం పైనే దేవుడిని, మిమ్మల్ని మాత్రమే**
- **రేపు జరగబోయే యుద్ధంలో తోడేళ్లందరూ ఏకమవుతారు.**
- **మీ బిడ్డ పాలనలో మీ ఇంట్లో మంచి జరిగిందా లేదా ఆలోచించండి : సీఎం వైయస్ జగన్**

**కర్నూలు:** ప్రతి కుటుంబంలో మార్పు కనిపిస్తే..అది మా జగనన్న పాలన, మనందరి పాలన అంటారని సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పాదయాత్రలో, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను ఈ 52 నెలల పాలనలో నిలబెట్టుకున్నానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాల జీవన ప్రయాణంలో తోడుగా ఉన్నానని చెప్పారు. ఎక్కడా అవినీతి, వివక్ష లేకుండా నేరుగా ఖాతాల్లో నిధులు వచ్చి చేరుతున్నాయన్నారు. ప్రతీ అడుగులో వెనుకబడిన వర్గాల చేయి పట్టుకుని నడిపిస్తున్నామన్నారు. అప్పట్లో గజదొంగల ముఠా రాష్ట్రాన్ని దోచేసింది. అప్పుడు అభివృద్ధి ఎందుకు జరగలేదో ప్రజలు ఆలోచించాలి. అప్పుడు ఇప్పుడు అదే రాష్ట్రం, అదే బడ్జెట్. మారింది కేవలం ముఖ్యమంత్రి మాత్రమే. చంద్రబాబు పాలన చూస్తే కుప్పంలో కూడా ఆయన మావాడే అని చెప్పుకునే పరిస్థితి లేదు. కుప్పంలో ఒక్క పేదవాడికి కూడా చంద్రబాబు స్థలం ఇవ్వలేదు. కానీ, మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం కొన్ని వేల ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. వెనుకబడిన కులాలను, వెనుకబడిన వర్గాలను.. వెన్నెముక మాదిరిగా దృఢంగా మారుస్తామూ అని ఏదైతే మాట ఇచ్చామో పాదయాత్ర సందర్భంగా.. ఈ రోజు నేను మీ బిడ్డగా మీ అన్నగా.. మీ తమ్ముడిగా.. సగర్వంగా తలెత్తుకుని చెబుతా ఉన్నాను. ఈ 52 నెలల పరిపాలనలో నవరత్నాల్లోని ప్రతీ ఒక్క కార్యక్రమం ద్వారా నా ఎస్సీలను, నా ఎస్టీలను, నా బీసీలను, నా మైనారిటీలను, నా నిరుపేద వర్గాలను చేయి పట్టుకుని నడిపించగలిగాను. వారి జీవిత ప్రయాణంలో తోడుగా ఉండగలిగామని సగర్వంగా, మీ బిడ్డగా చెప్పుకోవడానికి గర్వపడుతున్నాని చెప్పారు. "వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు కార్యక్రమం గురువారం కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరులో ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం వైయస్ జగన్ బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు.

**ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్**

చిక్కటి చిరునవ్వుల మధ్య, చెరగని ఆత్మీయతల మధ్య ఇంతటి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమం ఇక్కడి నుంచి ప్రారంభిస్తున్నాం.

వెనుకబడిన కులాలను, వెనుక బడిన వర్గాలను వెన్నెముక కులాలుగా మార్చుతామని పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాటను ఈ రోజు మీ బిడ్డగా, మీ అన్నగా, మీ తమ్ముడిగా సగర్వంగా తలెత్తుకొని చెబుతున్నాను. ఈ 52 నెలల పరిపాలనలో నవరత్నాల్లోని ప్రతి పథకం ద్వారా నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలను, నా నిరుపేద వర్గాలను చెయ్యి పట్టుకుని నడిపించాను. తోడుగా నిలిచానని సగర్వంగా చెబుతున్నాను.

తోడుగా నిలిచే కార్యక్రమంలో భాగంగా సొంతషాపు ఉన్న రజక, నాయీ బ్రహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు ప్రతి ఏటా రూ.10 వేల ఆర్థికసాయం చేస్తూ జగనన్న చేదోడు కార్యక్రమం ద్వారా నేరుగా బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నాం.

క్రమం తప్పకుండా వరుసగా నాలుగో ఏడాది ఇవాళ అక్షరాల 3.25 లక్షల మందికి రూ.325 కోట్లు ఇక్కడి నుంచి బటన్ నొక్కి వాళ్ల ఖాతాల్లో జమ చేస్తున్నాను.

జగనన్న చేదోడు పథకంలో 1.80 లక్షల మంది టైలర్లకు మంచి జరుగుతోంది. 1.45 లక్షల మంది నాయీబ్రహ్మణలకు, రజకులకు మంచి జరుగుతుంది.
జగనన్న చేదోడు పథకం ద్వారా ఇప్పటి వరకు అక్షరాల రూ.1,251 కోట్లు ఈ ఒక్క పథకానికే ఇవ్వడం జరిగిందని చెప్పడానికి సంతోషపడుతున్నాను.

ఈ నాలుగేళ్ల పాలనలో జగనన్నచేదోడు పథకం ద్వారా అనేక మందికి రూ.40 వేల దాకా ఇవ్వగలిగాం. ఆలోచన చేయండి.
గతానికి, ఇప్పటికీ పోలికలు చూడమని కోరుతున్నాను. ఈ 52 నెలల కాలంలో అక్షరాల రూ.2.35 లక్షల కోట్లు మీ బిడ్డ బటన్ నొక్కి మీ ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఎక్కడా ఎవరూ లంచాలు అడగడం లేదు. వివక్ష చూపడం లేదు. ఈ పద్ధతిలో మీ బిడ్డ హయాంలో అందరికీ మంచి చేయగలిగాను.

చేతి వృత్తులను నమ్ముకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారందరికీ కూడా బతకలేని పరిస్థితి వస్తే ఎలా అన్నది కూడా ఆలోచన చేయండి. గత ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఈ ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వం వచ్చాక వారిని ఆదుకునేందుకు ఆలోచన చేస్తూ అడుగులు వేస్తున్నాం.
చేదోడు కార్యక్రమం, వాహన మిత్ర, స్వయం ఉపాధిని ప్రోత్సహించే అనేక పథకాల ద్వారా తోడుగా నిలుస్తున్నాను. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది సహాయం అందించే కార్యక్రమం జరుగుతున్నది ఈ నాలుగేళ్ల పాలనలోనే అన్నది గమనించాలని కోరుతున్నాను.

ప్రతి అడుగులోనూ కూడా నా..నా..అంటూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ, నా పేద వర్గాలు అంటూ చెయ్యి పట్టుకుని నడిపిస్తున్నాను. అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలుస్తూ, వారి పిల్లలకు సొంత మేనమామగా తోడుగా నిలిచి అడుగులు వేస్తున్నాను.
నా అక్కచెల్లెమ్మలు బాగుంటేనే కుటుంబాలు బాగుంటాయని, వారికి తోడుగా నిలబడుతూ ఈ నాలుగేళ్ల పాలనలో అక్కచెల్లెమ్మలకు వైయస్ఆర్ ఆసరా ద్వారా చెయ్యి పట్టుకుని నడిపించాను. అక్షరాల 75 లక్షల మంది స్వయం సహాయక సంఘాలకు రూ.1900 కోట్లు ఇచ్చాను. జనవరిలో మరో రూ.6 కోట్లు ఇవ్వనున్నాం. సున్నా వడ్డీ కింద మరో రూ.4969 కోట్లు ఇచ్చి తోడుగా ఉన్నాను.

వైయస్ఆర్ చేయూత అన్న పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయసు ఉన్న అక్కచెల్లెమ్మలకు ప్రతి ఏటా రూ.18,500 ఇస్తూ రూ.14,129 కోట్లు ఇప్పటి వరకు ఇచ్చాను. మళ్లీ ఈ జనవరిలో మరో రూ.5 వేల కోట్లు ఇవ్వనున్నాం.

ఈరోజు వైయస్ఆర్ కాపు నేస్తం, వైయస్ఆర్ ఈబీసీ నేస్తం ద్వారా అక్కచెల్లెమ్మలకు ఆర్థికసాయం అందిస్తున్నాం. అక్షరాల రూ.2028 కోట్లు కాపులకు ఇచ్చాం.ఈబీసీ నేస్తం ద్వారా రూ.1257 కోట్లు ఇవ్వగలిగామని చెప్పడానికి సంతోషపడుతున్నాను.
వైయస్ఆర్ మత్స్యకార భరోసా ద్వారా 2.44 లక్షల మంది మత్స్యకార కుటుంబాలకు రూ.538 కోట్లు ఇచ్చాం. వైయస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా 82 వేల కుటుంబాలకు ఇప్పటి వరకు రూ.982 కోట్లు. వైయస్ఆర్ వాహనమిత్ర ద్వారా 2.76 లక్షల మందికి స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ రూ.1302 కోట్లు ఇచ్చాం.

జగనన్న తోడు ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ చిరువ్యాపారాలు చేసుకుంటున్న వారికి పెట్టుబడి ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.10 వేలు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తున్నాం. ఈ పథకం ద్వారా రూ.2956 కోట్లు ఇచ్చాం. ఈ పథకాలన్నీ కూడా ఇంతకు ముందు ఎప్పుడైనా విన్నామా? ఎప్పుడైనా జరిగాయా? ఆలోచన చేయమని కోరుతున్నాను. అడుగడుగునా కూడా నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ, నా పేద వర్గాలు అంటూ అడుగులు వేసింది ఈ 52 నెలల పాలనలోనే కాదా?.
ఏ పార్టీకి ఓటు వేశామని ఎవరూ అడగడం లేదు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమపథకాలు అందిస్తున్నాం. గతంలో ఎప్పుడు జరగని విధంగా ఈ రోజు అన్ని జరుగుతున్నాయి. ఆలోచన చేయండి. అప్పుడు, ఇప్పుడు అదే బడ్జెట్, అదే రాష్ట్రం. మారింది కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారారు. ఆలోచన చేయండి. అప్పుల పెరుగుదల అప్పటి కన్నా ఇప్పుడు తక్కువే. మారింది కేవలం ముఖ్యమంత్రి మాత్రమే. అప్పుడు ఎందుకు జరగలేదు. ఆలోచన చేయండి. గతానికి ఇప్పటికీ తేడా ఏంటో ఆలోచన చేయమని కోరుతున్నాను.

గతానికి, ఇప్పటికీ ఒకే ఒక్క తేడా..మీ బిడ్డ మనసు..మీ బిడ్డ బటన్నొక్కుతున్నాడు. నేరుగా డబ్బులు వెళ్తున్నాయి. అప్పట్లో జరిగింది ఏమిటి. ఒక గజ దొంగల ముఠా, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, ఒక దత్తపుత్రుడు. వీళ్లందరూ కూడా దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం. అప్పటికీ ఇప్పటికీ తేడా ఇదీ.

అప్పట్లో గజ దొంగల ముఠా రాష్ట్రాన్ని దోచేశారు. మీ బిడ్డ పాలనలో బటన్ నొక్కుతున్నాడు. నేరుగా మీ ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయి. ఇదే తేడా?
ఏ పేద కుటుంబం అయినా కూడా ఏం కోరుకుంటుంది అన్నది ఒక్కసారి ఆలోచన చేయండి. రైతు, రైతు

2లో




## విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి రూ.1,04,278 కోట్ల ఎగుమతులు నమోదు - శ్రీనివాస్ ముప్పాల, జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్

**విశాఖపట్నం :** విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ (VSEZ), జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల, IRSME VSEZ ఏప్రిల్-సెప్టెంబర్ 2023 కాలంలో రూ.1,04,278 కోట్ల ఎగుమతులను నమోదు చేసి 30% వృద్ధిని నమోదు చేసిందని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

సంబంధిత కాలానికి అంటే, 2022-23కి మునుపటి సంవత్సరం కంటే, సేవల ఎగుమతులు రూ.76,413 కోట్లు కాగా, సరుకుల ఎగుమతులు రూ.28,315 కోట్లు. ఐతే సేవల ఎగుమతులు 34% పెరిగాయని, అదే సమయంలో సరుకుల ఎగుమతులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే 21% పెరిగాయని పేర్కొన్నారు.

**ఉపాధి:**

VSEZ రూ.1,04,961 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 30.06.2023 నాటికి 6,61,579 మందికి ఉపాధిని కల్పించటం శుభ పరిణామమని తెలిపారు.

కొత్తగా SEZ యూనిట్ ప్రతిపాదనలు 2వ త్రైమాసికంలో (జూలై-సెప్టెంబర్ 2023) 11 కొత్త SEZ యూనిట్ ప్రతిపాదనలు , రెండు EOU ప్రతిపాదనలు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం పొందాయని ఆయన తెలియజేశారు. ఈ యూనిట్ల ద్వారా రూ.167 కోట్ల



పెట్టుబడితో పాటు 4048 మందికి ఉపాధి లభించనుంది.

**ఏపీలో ఐదు కొత్త సెజ్ యూనిట్లు**

ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కొత్త SEZ యూనిట్ ప్రతిపాదనలు ఆమోదం పొందాయి - అక్షర మెటల్స్ బంగారు ఆభరణాల తయారీ , డైమండ్స్ పాలిషింగ్ కోసం, Gaia Crew Pvt బయోడిగ్రేడబుల్ కట్లరి వ్యాపారం కోసం, న్యూట్రాస్యూటికల్స్ తయారీకి లీ హెల్త్ డొమైన్, హెవీ మినరల్స్ కోసం M/s.Salgo మినరల్స్, వేర్‌హౌసింగ్ , సహాయక సేవల కోసం M/s.Tanmayee లాజిస్టిక్స్ కొరకు ఏర్పాటు చేయనున్నాయి.

**తెలంగాణ**

తెలంగాణ రాష్ట్రంలో, 6 కొత్త సెజ్ యూనిట్ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది 1). ఫెడెక్స్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ సప్లై చైన్ సర్వీసెస్ (ఇండియా) ప్రై.లి. లిమిటెడ్, 2). డి నోవో టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రై.లి. లిమిటెడ్ 3). DigitalOps టెక్నాలజీ pvt. లిమిటెడ్ 4). మిన్‌ఫీ టెక్నాలజీస్ ప్రై.లి. లిమిటెడ్ 5). టెరాఫినా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రై.లి. లిమిటెడ్ 6). ఎంఫాసిస్ లిమిటెడ్

పైన పేర్కొన్న అన్ని యూనిట్లు IT, సేవలు, IT, ఆధారిత సేవలను అందించడం కొరకు ఏర్పడనున్నాయని తెలిపారు.

రెండు IT, ప్రతిపాదనలు Granules Life Sciences Limited Pvt. ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల తయారీకి , Protouch Staffing Pvt బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు పరిమితం చేయబడిందని జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

రాజధాని వార్తలు

## రైతుల యాన్యుటీ చెల్లింపులకు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించటం సహేతుకమైన చర్య కాదు

రాజధాని అమరావతి నిర్మాణం కోసం తమ వ్యవసాయ భూమిని విడిచిపెట్టిన రైతులకు ఏపీ రాష్ట్రం ఎలాంటి బాధ్యత వహించదని రెండు రోజుల క్రితం రైతుల యాన్యుటీ చెల్లింపులకు వ్యతిరేకంగా ఒక అభ్యర్థన ను ఏపీ ఉన్నత న్యాయస్థానంలో దాఖలు చేసారు. రైతులకు యాన్యుటీ చెల్లింపుల వాస్తవాల్లోకి వెళ్తే , ఏపీ రాష్ట్ర ప్రభుత్వం గత 8 ఏళ్లుగా రైతులకు వార్షిక కౌలు చెల్లింపులు చేస్తోంది. అమరావతి రైతులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం వారు ఈ చెల్లింపులను పొందుతున్నారు. ఇందులో అమరావతి లో రాజధాని నిర్మించేందుకు ఇచ్చిన భూములకు బదులుగా రైతులకు 10 ఏళ్ల కౌలు లభిస్తుంది. కాబట్టి గత ప్రభుత్వం , ప్రస్తుత ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా అగ్రిమెంట్ ప్రకారం రైతులకు కౌలును చెల్లిస్తున్నాయి.

విచిత్రమేమిటంటే ఈ ఏడాది ప్రభుత్వం సకాలంలో చెల్లించలేదు. అమరావతి ప్రాంతానికి చెందిన రాజధాని రైతు పరిరక్షణ సమితికి చెందిన రైతుల బృందం ఆలస్యమైన కాలానికి వడ్డీతో సహా తమ కౌలు ను చెల్లించాలని కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు ఏపీ హైకోర్టులో తీవ్రంగా వాదించబడుతుండగా, అమరావతి రైతులకు ఏపీ ప్రభుత్వం ఏమీ బాకీ లేదని డిమాండ్ చేస్తూ ఓ వ్యక్తి ఇంప్లీడ్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

ఇది అసంబద్ధం,చట్ట ప్రకారమే రైతులకు, ప్రభుత్వానికి ఒప్పందం ఉంది. అమరావతి రైతులు గౌరవనీయమైన ఏపీ ఉన్నత న్యాయస్థానం నుండి త్వరగా న్యాయం పొందగలరని, వారి వార్షిక చెల్లింపులను ప్రభుత్వం వీలైనంత త్వరగా వేస్తుందని ఆశిద్దాం






# రాష్ట్రంలో సమగ్ర కులగణన -నవంబర్ 15 నుండి...

- బి.సి.ల్లో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి వారి అభ్యున్నతికే ఈ కులగణన
- బి.సి.ల చిరకాల కోర్కెను తీర్చేందుకు అధిక ప్రాధాన్యత నిస్తున్న ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో కులగణన చేస్తామని ఏప్రిల్ 11 న ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు కార్యరూపం
- సీనియర్ ఐ.ఏ.ఎస్.అధికారులతో ఇప్పటికే అధ్యయన కమిటీ ఏర్పాటు
- బి.సి. నాయకులు, కుల పెద్దల నుండి సూచనలు,సలహాలు సేకరించేందుకు ప్రాంతాల వారీగా రౌండ్ టేబుల్ సమావేశాలు
- ఈ కులగణనలో కీలక పాత్ర పోషించనున్న గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్లు
- అత్యల్ప కాలవ్యవధిలోనే ఈ కులగణన ప్రక్రియను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక
- రాష్ట్ర బి.సి.సంక్షేమం, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ



**రాజధాని వార్తలు, అమరావతి::** రాష్ట్రంలోని వెనుక బడిన తరగతి వర్గాల చిరకాల కోర్కె అయిన సమగ్ర కులగణనకు వచ్చే నెల 15 న శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార పౌరసంబంధాలు, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. వెనుక బడిన తరగతి వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల్లో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకురావాలనే లక్ష్యంతోనే ఈ సమగ్ర కులగణనను చేపట్టడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. బుధవారం వెలగపూడి ఆంధ్రప్రదేశ్ సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ మన చరిత్రను ఒక సారి పరిశీలిస్తే దేశంలో 1872 లో కులగణన ప్రక్రియ ప్రారంభమై 1901 నాటికి ఒక స్థాయికి వచ్చిందన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ తో కలిపి అప్పటి భారత దేశ జనాభా 30 కోట్లు ఉండేదని, అయితే బంగ్లాదేశ్, పాకిస్తాన్ విడిపోయినప్పటికీ ప్రస్తుత మన దేశ జనాభా నేటికి 140 కోట్లకు చేరుకుందన్నారు. అదే విధంగా 1901 నుండి 1941 వరకూ ప్రతి పది సంవత్సరాలకు ఒక సారి కులగణన జరిగిందన్నారు. అయితే 1941 లో రెండో ప్రపంచ యుద్ధం మరియు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నేపథ్యంలో 1941 సంవత్సరంలోని కులగణను పరిగణలోకి తీసుకోక పోవడం వల్ల 1931 జరిగిన కులగణననే చివరి కులగణన అని ఆయన తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తదుపరి 1951 నుండి ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన మాత్రమే నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ జనగణనలో ఎస్సీ, ఎస్టీ జనాభాను తప్ప మిగిలిన అన్ని కులాలను గంపగుత్తగా లెక్కించడం జరుగుచున్నదన్నారు. ఫలితంగా బి.సి. వర్గానికి చెందిన పలు కులాల ప్రజలు ఎంతగానో నష్టపోవడం జరుగుచున్నదన్నారు. బి.సి. వర్గంలో ఎన్నో వెనుక బడి కులాలు ఉన్నాయని, ఆ కులాల్లో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి వారి అభ్యున్నతికి అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించి అమలు పర్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కులగణన జరిపించాలనే డిమాండు ఎప్పటి నుండో ఉందని, రాష్ట్రంలో బి.సి. వర్గాలకు చెందిన పలువురు నాయకులు, ప్రజలు ఎన్నో విజ్ఞాపనలు, వినతులు ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ఈ డిమాండును ఏమాత్రము పట్టించుకోకుండా బి.సి.వర్గాలను నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బి.సి. వర్గాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వడమే కాకుండా పది మంది బి.సి.లకు మంత్రుల పదవులను కూడా కట్టబెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 139 బి.సి.కులాలను గుర్తించి కులాల వారీగా కార్పొరేషన్లను కూడా ఏర్పాటు చేయడమే కాకుండా నవరత్నాల పథకాలను పెద్ద ఎత్తున ఆయాకులాల వారికి అందజేయడం జరుగుచున్నదన్నారు.

అదే విధంగా బి.సి.ల్లో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి వారి అభ్యున్నతికి అనుగుణంగా పథకాలను రూపొందించి అమలు పర్చాలనే లక్ష్యంతో ఈ ఏడాది ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్రంలో కులగణన చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. ప్రతి పదేళ్లకు ఒక సారి జరిగే జనగణనతో పాటు సమగ్ర కులగణనను కూడా రాష్ట్రంలో జరిపించాలని గత బడ్జెట్ సమావేశాల్లో శాసన సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకూ కేంద్రం నుండి ఎటు వంటి సమాధానం రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలకు అనుగుణంగా రాష్ట్రంలో కులగణన చేయించాలని గత శాసన సభా సమావేశాల్లో తీర్మానించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు గ్రామ, వార్డు సచివాలయ శాఖలకు చెందిన ముఖ్యకార్యదర్శులతో ఇప్పటికే ఒక అధ్యయన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ నేతృత్వంలో గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల సహకారంతో రాష్ట్రంలో కులగణనను వచ్చే నెల 15 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకై ప్రత్యేకించి ఒక యాప్ ను కూడా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కులగణనలో భాగంగా బి.సి. నాయకులు, కుల పెద్దల నుండి సూచనలు,సలహాలు సేకరించేందుకు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, కర్నూలు మరియు తిరుపతి ప్రాంతాల వారీగా రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా బి.సి. కులాల నుండి తగు సూచనలు, సలహాలు స్వీకరించేందుకు ఒక ఇ-మెయిల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్లు వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందని, అత్యల్ప కాలవ్యవధిలోనే ఈ కులగణన ప్రక్రియను పూర్తి చేసేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

RAJADHANIVARTALU.COM 9440662699

## మార్పు కనిపిస్తే - అది జగనన్న పాలనే...

(1వ పేజీ తరువాయి)

కూలీ కుటుంబం కావచ్చు. సాంప్రదాయ వృత్తులు చేసుకునే కుటుంబం అయినా కూడా ఏం కోరుకుంటారు.

అందరూ కోరుకునేది తమ కుటుంబానికి ఎప్పుడైనా వైద్యం అవసరమైతే ప్రభుత్వం తోడుగా ఉండాలని కోరుకుంటుంది. తమ కుటుంబానికి ఇంటి ముందుకు వచ్చి లంచాలు లేకుండా, ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ మన చేతికే సంక్షేమపథకాలు ఇచ్చే ప్రభుత్వం రావాలని కోరుకుంటుంది. ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇవ్వాలని, ఇల్లు కట్టించి ఇవ్వాలని

అలాంటి ప్రభుత్వం రావాలని ఏ పేద కుటుంబం అయినా కోరుకుంటుంది. నిరుపేద కుటుంబాన్ని శాశ్వతంగా పేదరికం నుంచి బయటకు పడేసేందుకు పిల్లలను చదివించే మంచి మేనమామ ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలని ప్రతి పేద కుటుంబం కోరుకుంటుంది.

అవ్వాతాతలను సంతృప్తి స్థాయిలో ఉంచాలని, అలాంటి ప్రభుత్వం రావాలని ప్రతి కుటుంబం కోరుకుంటుంది. అక్కచెల్లెమ్మల సాధికారతకు, వారికి అండగా తోడుగా నిలబడే మంచి అన్న, తమ్ముడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుంది. ఇలాంటి మార్పులన్నీ కూడా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ, ప్రతి కుటుంబంలోనూ ఇలాంటి మార్పులు కోరుకుంటే, అలాంటి పాలన కనిపిస్తే..అది మా పాలన, మనందరి పాలన అంటారు. అది మా బిడ్డ పాలన అంటారు. అది మా జగనన్న పరిపాలన అంటారు.

చంద్రబాబు పాలన చూస్తే..కుప్పంలో ప్రజలకు కూడా చంద్రబాబు మా వాడు అని చెప్పుకునే పరిస్థితి కూడా అక్కడ కనిపించదు. కుప్పంలో పేదవాడికి ఇంటి స్థలంకావాలంటే 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన వ్యక్తి..పేదవాడికి ఇంటి స్థలాలు ఇవ్వలేకపోయాడు. అక్షరాల 20 వేల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడమే కాకుండా 8 వేల మందికి పక్కా ఇల్లు నిర్మిస్తున్నది మీ బిడ్డ ప్రభుత్వమే.

ఎన్నికలప్పుడు చంద్రబాబు అన్న మాటలు గుర్తున్నాయా? అప్పట్లో చంద్రబాబు ఏమన్నారంటే ..మీ ఇళ్లకు చంద్రబాబు, దత్తపుత్రుడి సంతకాలతో లెటర్లు తీసుకువచ్చారు. టీవీ అన్ చేస్తే చాలు..రూ.87612 కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ కావాలంటే, బ్యాంకుల్లో బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలనే మాటలు వినిపించాయి. చంద్రబాబు సీఎం అయ్యారు..రుణాలు మాఫీ దేవుడు ఎరుగు, అప్పడి దాకా రైతులకు ఇస్తున్న సున్నా వడ్డీ రుణాలను కూడా ఎత్తేశాడు. కేవలం రూ.15 వేల కోట్లు కూడా ఇవ్వలేదు. సున్నా వడ్డీ పథకం రద్దై, బ్యాంకుల్లో బంగారం వేలం వేశారు.

అప్పటి పాలనకు, మీ బిడ్డ పాలనకు మధ్య తేడాను గమనించండి, మనం చెప్పిన మాటకు మిన్నగా ప్రతి రైతుకు తోడుగా ఉంటూ నడిపిస్తున్న ప్రభుత్వం మీ బిడ్డప్రభుత్వం. తేడా గమనించండి.

ఎన్నికల మేనిఫెస్టోను అప్పట్లో చంద్రబాబు చెత్తబుట్టలో వేశాడు. కనీసం 10 శాతం కూడా అమలు చేయలేదు. మీ బిడ్డ పాలనలో ఎన్నికలప్పుడు మీ బిడ్డ చెప్పిన మేనిఫెస్టోలో 99 శాతం వాగ్దానాలు పూర్తి చేసి ప్రతి గడప వద్దకు మేనిఫెస్టోను తీసుకెళ్లాడు. గడప గడపకు వెళ్లి అక్కచెల్లెమ్మల ఆశీస్సులు తీసుకుంటున్న మీ బిడ్డ పాలనను గమనించండి.

చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలతో మొదలు రాజధాని భూములు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ వరకు, ఫైబర్ గ్రీడ్ నుంచి మొదలై మద్యం కొనుగోళ్ల వరకు దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం. ఏకంగా ఇది తప్ప వేరేది కనిపించలేదు. మీ బిడ్డ పరిపాలనలో రూ.2.38 లక్షల కోట్లు నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు. నేరుగా మీ ఖాతాల్లో జమ అవుతోంది. ఎవరు లంచాలు అడగడం లేదు. వివక్ష లేదు.

పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలను మోసం చేస్తూ చంద్రబాబు అన్న మాటలు జ్ఞాపకం ఉందా? అప్పట్లో టీవీల్లో ప్రకటనలు వచ్చేవి. మంగళసూత్రం లాక్కెళ్తుంటే బాబు వచ్చి కాపాడారు అంటూ అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చేది. బాబు సీఎం అయ్యాక అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు సీ, డీ గ్రేడ్‌కు దిగజారిపోయాయి. 18 శాతం పొదుపు సంఘాలు దిగజాయిపోయాయి. పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ పథకం కూడా చంద్రబాబు ఎత్తేశాడు.

అక్కచెల్లెమ్మలకు తోడుగా మంచి అన్నగా, తమ్ముడిగా మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలోకి వచ్చి చేయ్యి పట్టుకుని నడిపిస్తున్నాడు. వైయస్‌ఆర్ ఆసరా, సున్నా వడ్డీ పథకం, వైయస్‌ఆర్ చేయూత, అమ్మ ఒడిద్వారా ఆదుకోగలిగారు. ఈ రోజు ఆ సంఘాలు ఏ, బీ గ్రేడ్‌లుగా వర్ధిల్లుతున్నాయి. బ్యాంకులు సెల్యూట్ కొట్టి పొదుపు రుణాలు ఇస్తున్నారు. దేశం మొత్తం మన రాష్ట్రంలోని పొదుపు సంఘాలను, అక్కచెల్లెమ్మల వైపు చూస్తోంది.

పేదవాడు ఎలా బతుకుతున్నాడని గతంలో ఎవరూ ఆలోచన చేయలేదు. ఇంటి స్థలం ఉందా? ఇల్లు ఉందా అని ఆలోచన చేయలేదు. గత ప్రభుత్వం పేదవారికి ఒక్క సెంట్ కూడా ఇవ్వలేదు.

మీ బిడ్డ సీఎం అయ్యాక అక్కచెల్లెమ్మలకు మంచి చేస్తూ ఏకంగా 31 లక్షల మందికి ఇంటి పట్టాలు ఇచ్చాను. కనీసం ఇంట్లో ముగ్గురు ఉంటే దాదాపుగా కోటి మంది ప్రజలకు ఇంటి పట్టాలు పొందారు.

22 లక్షల ఇల్లు కూడా ఈ రోజు వేగంగా ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయి. తేడా గమనించమని కోరుతున్నాను. చంద్రబాబు ఎంత మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాడో ఆలోచన చేయండి.

జాబు రావాలంటే బాబు రావాలన్నారు. జాబు ఇవ్వకపోతే ఇంటింటికీ రూ.2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశాడు. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక ..స్వాతంత్రం వచ్చాక మన రాష్ట్రంలో 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే మీ బిడ్డ ఏకంగా 2.07 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాడు. ఇందులో 87 శాతం పేదవర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వగలిగాం. గతంలో ఏ పౌర సేవ కావాలన్నా కూడా ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగేవారు. అప్పట్లో రైతులు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కోసం ఎండా వానాకు క్యూలో నిలబడేవారు. మీ బిడ్డ పాలనలో ఈ రోజు అవన్నీ కూడా మన గ్రామం వద్దకే, మన గడప వద్దకే వస్తున్నాయి. చిక్కటి చిరునవ్వులతో మన వలంటీర్లు గుడ్‌మార్నింగ్ చెబుతూ తోడుగా ఉంటున్నారు. మార్పును గమనించమని కోరుతున్నా.

అప్పట్లో ఆరోగ్యశ్రీని ఎలా వదిలించుకోవాలని ఆరోజు పరిపాలన సాగింది. రాష్ట్రంలో 104, 108 వాహనాలకు కనీసం డీజిల్ ఖర్చులు కూడా ఇచ్చేవారు కాదు.

చంద్రబాబు పాలన పోయి మీ బిడ్డ పాలన వచ్చింది. ఈ రోజు రాష్ట్రంలో ఏకంగా 18 మెడికల్ కాలేజీలు కడుతున్నాం. ఆదోనిలోనే మెడికల్ కాలేజీ మొట్ట మొదటి సారి కడుతున్నాం. 1600 కొత్త 108, 104 వాహనాలు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాం. ఆరోగ్యశ్రీ పరిధిని 3300 రోగాలకు విస్తరించింది. ఇదంతా మీ బిడ్డ హయాంలోనే. ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వెళ్లే సమయంలో వైయస్‌ఆర్‌ఆరోగ్య ఆసరా కింద రూ.5 వేల చొప్పున నెల నెల అందిస్తున్నాం.

గ్రామ గ్రామంలోనూ విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ కాన్సెప్ట్ కనిపిస్తోంది. ఈ రోజు జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో జల్లెడ పడుతూ మీ ఇంటి వద్దే పరీక్షలు చేయిస్తున్నాం. ఇదంతా మీ బిడ్డ పరిపాలనలోనే జరుగుతుంది. ఆలోచన చేయండి.

మన నిరుపేదలందరూ కూడా వెళ్లే ప్రభుత్వ స్కూళ్లను ఇంగ్లీష్ మీడియంగా మార్చాం. పేద పిల్లలు బాగా చదవాలని ఆలోచన చేసి ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చాం. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పూర్తిగా డిజిటలైజ్ చేస్తూ బోధన సాగిస్తున్నాం. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తున్నాం. స్కూల్‌కు సంతోషంగా వెళ్లాలని, ప్రతి రోజు మెనూ మార్చి గోరుముద్ద అమలు చేస్తున్నాం. విద్యా కానుక కిట్లు ఇస్తున్నాం. బైజూస్ కంటెంట్ తీసుకువచ్చాం. ఐబీ దిశగా అడుగులు పడుతున్నాయి.

గతంలో పేదవాడి గురించి ఆలోచన చేసిన పరిస్థితి లేదు. పైగా పేదవాడిని అహంకార దోరణితో అవమానించారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని చంద్రబాబు అన్న మాటలు గుర్తున్నాయా. బీసీల తోకలు కత్తరిస్తానన్న బాబు మాటలు గుర్తున్నాయా? కోడలు మగబిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా అని అవహేళన చేశాడు.తేడా గమనించండి.

చంద్రబాబు రాజధాని నగరంలో పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇస్తే..అడ్డు తలుగుతూ కులాల మధ్య సమతూల్యం దెబ్బతింటుందని చెప్పి కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. మీ బిడ్డ అనే మాట...నా...నా...నా.. అంటూ పేదవాడికి తోడుగా ఉంటూ అడుగులు వేస్తున్నాం. రాబోయేది కురుక్షేత్ర సంగ్రామంలో యుద్ధం జరుగబోయేది ఎవరికో తెలుసా..పేదవాడు ఒకవైపు, పెత్తందారి మరోవైపు. కులాల మధ్య కాదు యుద్ధం జరిగేది. రేపుజరిగేది క్లాస్ వార్..పేదవాడు ఒకవైపు,పెత్తందారు మరోవైపు ఉండే యుద్ధం జరుగబోతోంది.

వీరి మాదిరిగా మీ బిడ్డకు టీవీ చానల్స్, ఈనాడు, ఆంధ్రజ్యోతి సపోర్టుగా లేవు. వీళ్ల మాదిరిగా దత్తపుత్రుడి అండ, తోడు ఉండదు. ఆలోచన చేయండి. రేపు జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో కౌరవులందరూ ఏకమవుతారు. తోడేళ్లన్ని ఏకమవుతాయి. కానీ మీ బిడ్డకు పైన దేవుడి దయ, మీ చల్లని దీవెనలు మాత్రమే. పైన దేవుడిని, మిమ్మల్ని మాత్రమే మీ బిడ్డ నమ్ముకున్నాడు. రేపు జరుగబోయే కురుక్షేత్రంలో ఓటువేసేందుకు వెళ్తున్నప్పుడు ఒక్కటే ఒక్కటి కొలమానంగా తీసుకోండి.

మీ ఇంట్లో మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగిందా?లేదా అన్నది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మీకు మంచి జరిగితే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి. మీ బిడ్డ నమ్ముకున్నది మిమ్మల్నే అని తెలియజేస్తూ..దేవుడి చల్లని దీవెనలు, ఇంకా ఎక్కువ చేసేపరిస్థితి దేవుడు ఇవ్వాలని, పేదవాడికి ఇంకా మంచి చేసే పరిస్థితులు మీ బిడ్డకు రావాలని కోరుకుంటూ సీఎం వైయస్ జగన్ ప్రసంగం ముగిస్తూ ఎమ్మిగనూరుకు వరాల జల్లు కురిపించారు. రూ.47 వేల కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున...వైయస్సార్ లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డులు- ఎచీవ్‌మెంట్ అవార్డుల ప్రకటన- 2023 -జి.వి.డి.కృష్ణమోహన్, కమ్యూనికేషన్స్ ఎడ్వైజర్.

వరసగా మూడో సంవత్సరం, రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత అవార్డుల్ని కమిటీ ప్రకటిస్తోంది. కమిటీలో శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, శ్రీ దేవులపల్లి అమర్, .వి.డి.కృష్ణమోహన్ తో పాటు -ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి శ్రీ ముత్యాల రాజు, ఐ అండ్ పీఆర్ కమిషనర్ శ్రీ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి, వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు సభ్యులు! ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాలనుంచి లబ్ధ ప్రతిష్ఠుల్ని దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డులకు కమిటీ మూడేళ్ళుగా ఎంపిక చేస్తోంది!

-రాష్ట్ర ప్రభుత్వ వైయస్సార్ అవార్డుల్లో 23 లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డులుబీ 4 ఎచీవ్‌మెంట్ అవార్డులు!

2023లో వైయస్సార్ లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్, ఎచీవ్‌మెంట్ అవార్డులకు ఎంపిక అయిన వారి జాబితా:

వ్యవసాయం:

1) శ్రీమతి పంగి వినీత-(ఎచీవ్‌మెంట్ అవార్డు) 2) శ్రీ వై.వి.మల్లారెడ్డి- అనంతపురం

ఆర్ట్ అండ్ కల్చర్:

1) శ్రీ యడ్ల గోపాలరావు-రంగస్థల కళాకారుడు-శ్రీకాకుళం
2) శ్రీ తలిసెట్టి మోహన్- కలంకారీ-తిరుపతి
3) శ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి-హరికథ- బాపట్ల
4) శ్రీ కోన సన్యాసి- తప్పెటగుళ్ళు-శ్రీకాకుళం జిల్లా
5) ఉప్పాడ హ్యాండ్ లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ-కాకినాడ
6) శ్రీ ఎస్.వి.రామారావు-చిత్రకారుడు-కృష్ణా
7) శ్రీమతి రావు బాల సరస్వతి- నేపథ్య గాయని-నెల్లూరు
8) శ్రీ తల్లావఝుల శివాజీ-చిత్రకారుడు, రచయిత, పాత్రికేయుడు- ప్రకాశం
9) శ్రీ చింగిచెర్ల కృష్ణారెడ్డి- జానపద కళలు-అనంతపురం
10) శ్రీమతి కలీసాహెబీ మహబూబ్- షేక్ మహబూబ్ సుబానీ దంపతులకు-నాదస్వరం-ప్రకాశం

తెలుగు భాష- సాహిత్యం:

1) శ్రీ ప్రొఫెసర్ బేతవోలు రామబ్రహ్మం-పశ్చిమ గోదావరి
2) శ్రీ ఖదీర్ బాబు-నెల్లూరు-(ఎచీవ్‌మెంట్ అవార్డు)
3) శ్రీమతి మహెజబీన్-నెల్లూరు (ఎచీవ్‌మెంట్ అవార్డు)
4) నామిని సుబ్రహ్మణ్యం నాయుడు- చిత్తూరు
5) అట్టాడ అప్పలనాయుడు- శ్రీకాకుళం

క్రీడలు:

1) శ్రీ పుల్లెల గోపీచంద్- గుంటూరు
2) శ్రీమతి కరణం మల్లీశ్వరి- శ్రీకాకుళం

వైద్యం:

1) శ్రీ ఇండ్ల రామ సుబ్బారెడ్డి-మానసిక వైద్యం-ఎన్టీఆర్
2) ఈసీ వినయ్‌కుమార్‌రెడ్డి-ఈఎన్‌టీ- కాక్లియర్ ఇంప్లాంట్స్- వైయస్సార్

మీడియా:

1) శ్రీ గోవిందరాజు చక్రధర్-కృష్ణా
2) శ్రీ హెచ్చార్కే- కర్నూలు

సమాజ సేవ:

1) శ్రీ బెజవాడ విల్సన్- ఎన్టీఆర్
2) శ్రీ శ్యాం మోహన్-అంబేద్కర్ కోనసీమ-(ఎచీవ్‌మెంట్)
3) నిర్మల హృదయ్ భవన్-ఎన్టీఆర్
4 శ్రీ జి. సమరం- ఎన్టీఆర్

# చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై 36వ రోజూ కొనసాగిన నిరసనలు

**● ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ర్యాలీలు 'బాబుతో నేను' కార్యక్రమం ద్వారా ఇంటింట ప్రచారం**

**● ప్రజావేదికలు నిర్వహించి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరిస్తున్న టీడీపీ శ్రేణులు**

**హిందూపురం:** టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసనలు 36వ రోజూ కొనసాగాయి. నియోజకవర్గ కేంద్రాలలో రిలే నిరహార దీక్షలు కొనసాగిస్తున్నారు. బాబుతో నేను కార్యక్రమం ద్వారా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు ప్రజావేదికలను నిర్వహించి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. నల్ల రిబ్బలతో నిరసనలు తెలియజేశారు. హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల కేంద్రంలో టీడీపీ నాయకులు వీరభద్ర స్వామి ఆలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు మండల తెలుగుదేశంపార్టీ శ్రేణులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు.

కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులచే జగ్గంపేటలో రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద తొమ్మిది రోజులపాటు నవగ్రహ శాంతి హెూమం నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు పీటలపై గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు కామరాజు పేట ఎంపీటీసీ సభ్యురాలు అడపా సుహాసిని దంపతులు కూర్చోని హెూమం నిర్వహించారు. మడకశిర ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి మారెమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పామర్రు నియోజకవర్గం మొవ్వ మండల టీడీపీ బిసి సెల్ అధ్యక్షుడు వీర్ల నరేష్ కనక దుర్గమ్మకు 108 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు విడుదల కావాలని కోరుకున్నారు. పాలకొల్లులో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో మహిళలు నోటికి నల్ల రిబ్బన్లతో మౌనదీక్ష చేపట్టారు.

పుట్టపర్తి నియోజకవర్గం బొంతలపల్లి గ్రామంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గ్రామదేవత సత్తెమ్మకు పూజల నిర్వహించి నూట ఒక్క కొబ్బరికాయలు కొట్టారు. పోలవరం ఇంఛార్జ్ బొరగం శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పోలవరంలోని గోదావరిలో దిగి నిరసన తెలియజేశారు. అద్దంకిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి 11వ రోజు సైకిల్ యాత్ర చేశారు. అద్దంకి మండలం శింగరకొండ ఆలయం నుంచి గోవాడ వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఒరిస్సాలోని భువనేశ్వర్ లో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు

# నారా భువనేశ్వరికి పలు వర్గాల ప్రజల సంఘీభావం

రాజమహేంద్రవరం:- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును ఖండిస్తూ పలు ప్రాంతాల ప్రజలు నారా భువనేశ్వరికి తమ సంఘీభావం తెలియజేశారు. రంపచోడవరం, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు నుంచి వచ్చిన ప్రజలు, టీడీపీ కార్యకర్తలు రాజమహేంద్రంలో విద్యానగర్ లోని క్యాంప్ సైట్ లో భువనేశ్వరిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన పలువురు టీడీపీ కార్యకర్తలు కూడా భువనేశ్వరిని కలిశారు.

# రాష్ట్ర గవర్నర్ ను కలిసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

**● రాష్ట్ర గవర్నర్ ను కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ సీనియర్ నేత, శాసనమండలిలో టీడీపీ పక్షనేత యనమల రామకృష్ణుడు**

**● చంద్రబాబు అరెస్ట్ వెనకున్న రాజకీయ కుట్రల్ని, ఆధారాల్లేని కేసుల్లో జైలుకు పంపిన వైనాన్ని కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్ ని కోరాం**

● చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం ఏఏ అంశాలపై అయితే తప్పుడు కేసులు పెట్టిందో, వాటన్నింటికి సంబంధించిన పూర్తి వాస్తవాలను టీడీపీ గవర్నర్ ముందు ఉంచింది.

● స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్, ఫైబర్ నెట్ ప్రాజెక్ట్, ఇన్నర్ రింగ్ రోడ్ పై ప్రభుత్వం చేస్తున్న నిరాధార ఆరోపణలు..వాటిని తిప్పికొడుతూ టీడీపీ ఇప్పటికే ప్రజల ముందు ఉంచిన వాస్తవాలను గవర్నర్ కు అందించాం.

- అచ్చెన్నాయుడు

● ఎగ్జిక్యూటివ్ హెడ్ అరాచకాలు, అకృత్యాలను నిరోధించాలని, ప్రజలకు సంక్రమించిన రాజ్యాంగ, ప్రజాస్వామ్యమైన హక్కుల్ని, రూల్ ఆఫ్ లాను కాపాడాలని, కాన్ స్టిట్యూషనల్ హెడ్ అయిన గవర్నర్ గారిని కోరాం : యనమల రామకృష్ణుడు

గవర్నర్ ను కలిసిన వారిలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు, ఎం.ఏ.షరీఫ్ ఎమ్మెల్సీలు శ్రీమతి పంచుమర్తి అనురాధ, పరుచూరి అశోక్ బాబు, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు తదితరులు ఉన్నారు

జగన్మోహన్ రెడ్డి, అతని ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలతో పాటు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు ఇతరవర్గాలపై ప్రభుత్వం చేస్తున్న దాడులు.. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని సాగిస్తున్న దుర్మార్గాలను, రాజ్యాంగవ్యవస్థల్ని వ్యక్తి గత ప్రయోజనాలకోసం వినియోగిస్తున్న వైనాన్ని, ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిపై పెట్టిన తప్పుడు కేసులు...ఆయన్ని అన్యాయంగా జైలుకు పంపిన విధానాన్ని వాస్తవాలతో రాష్ట్ర గవర్నర్ శ్రీ జస్టిస్ అబ్దుల్ నజీర్ కు విన్నవించినట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తెలిపారు.

బుధవారం సాయంత్రం టీడీపీనేతలతో కలిసి గవర్నర్ గారిని కలిసిన అనంతరం అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు వారి మాటల్లోనే మీ కోసం...!

" టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిపై అక్రమ కేసు పెట్టి, 40 రోజులుగా ఆయన్ని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో నిర్బంధించిన వైనాన్ని, ఆయన్ని ఉగ్రవాదిలా అరెస్ట్ చేసిన తీరుని గవర్నర్ గారి దృష్టికి తీసుకెళ్లాం.

పైసా అవినీతి కూడా జరగని స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కేసులో చంద్రబాబు రూ.370 కోట్ల అవినీతికి పాల్పడ్డాడని జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం ఆరోపణలు చేసింది . తరువాత రూ.340కోట్లని విషప్రచారం చేశారు.. చివరకు దిగజారి రూ.27కోట్లనే స్థితికి దిగజారారు. కథ ముగింపుకు వచ్చేసరికి స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో కీలకంగా వ్యవహరించిన సంస్థ, కేంద్రప్రభుత్వానికి రూ.8..50 కోట్ల జీఎస్టీ చెల్లింపులు సరిగా చేయనందునే చంద్రబాబుపై కేసు పెట్టినట్టు జగన్ ప్రభుత్వం వాదిస్తోంది.

చంద్ర బాబునాయుడిపై వైసీపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగింద ని తొలుత తప్పుడు కేసుపెట్టి అరెస్ట్ చేసింది. తరువాత ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో అవినీతి అని, ఇన్నర్ రింగ్ రోడ్ లో తప్పుజరిగిందని కేసులు పెట్టింది. ఈ మూడు అంశాలకు సంబంధించిన వాస్తవాల్ని ఇప్పటికే టీడీపీ ప్రజలముందు ఉంచింది. ప్రజల ముందు ఉంచిన వాస్తవాలనే నేడు గవర్నర్ గారి దృష్టికి తీసుకెళ్లాం. తాము అందించిన సమాచారం మొత్తాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఒక సవివరమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించాలని గవర్నర్ గారిని కోరాము. తాము చేసిన విజ్ఞప్తిపై గవర్నర్ శ్రీ జస్టిస్ అబ్దుల్ నజీర్ గారు సానుకూలంగా స్పందించారు. చంద్రబాబుపై పెట్టిన కేసులు..



వాటిపై కోర్టుల్లో జరుగుతున్న విచారణ అంతా తనకు తెలుసునని గవర్నర్ గారు తమతో చెప్పారు.

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుంచీ సీఐడీని, పోలీస్ వ్యవస్థను జేబుసంస్థలుగా మార్చుకొని టీడీపీనేతలపై, గిట్టని మీడియా సంస్థలపై, వాటి యాజమాన్యాలపై ఏ విధంగా తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడో, ఎలా కక్షసాధింపులకు పాల్పడుతున్నాడో చూస్తూనే ఉన్నాం. తప్పుడు కేసులు పెట్టడం.. తర్వాత వాటిని విచారించకుండా, వాస్తవాలు బయటకు రానివ్వకుండా ఈ ప్రభుత్వం ఎలా తొక్కిపెడుతోందో చూస్తూనే ఉన్నాం. అలానే ప్రజల్ని వేధిస్తున్న తీరుని కూడా గమనిస్తున్నాం. ముఖ్యంగా దళితులు, బీసీలు, మైనారిటీలపై వైసీపీనేతలు, ముఖ్యమంత్రి సాగిస్తున్న దారుణాలు, దుర్మార్గాలను కూడా గవర్నర్ గారికి తెలియ చేశాం." అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

ఎగ్జిక్యూటివ్ హెడ్ అరాచకాలు, అకృత్యాలను నిరోధించాలని, ప్రజలకు సంక్రమించిన రాజ్యాంగ, ప్రజాస్వామ్యమైన హక్కుల్ని, రూల్ ఆఫ్ లాను కాపాడాలని, కాన్ స్టిట్యూషనల్ హెడ్ అయిన గవర్నర్ గారిని కోరాం : యనమల రామకృష్ణుడు

"జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినుంచీ తన క్రిమినల్ కేరక్టర్ తో, రాజకీయ కక్షసాధింపులతో పాల్పడుతున్న చర్యలను గవర్నర్ గారి దృష్టికి తీసు కెళ్లాం. అలానే చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులు.. వాటివెనకున్న రాజకీయ కారణాల్ని కూడా ఆయనకు తెలియచేశాం.

రాష్ట్రంలో గవర్నర్ గారు కాన్ స్టిట్యూషనల్ హెడ్ గా ఉంటే, ముఖ్యమంత్రి ఎగ్జిక్యూటివ్ హెడ్ గా ఉంటారు. ఎగ్జిక్యూటివ్ హెడ్ గా ఉన్న వ్యక్తి ప్రజలపై కనికరం, ప్రతిపక్షాలపై గౌరవం లేకుండా, రూల్ ఆఫ్ లా అనేది విస్మరించి తనకు నచ్చినట్టు వ్యవహరిస్తున్న తీరుని గవర్నర్ గారికి తెలియ చేశాం. ఎగ్జిక్యూటివ్ హెడ్ రాజకీయాలే ప్రధాన ధ్యేయంగా, తన స్వార్థప్రయోజనాలే పరమావధిగా వ్యవహరిస్తూ, రాజ్యాంగ వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకొని చేస్తున్న అక్రమాలు..అకృత్యాలు.. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ పై కాన్ స్టిట్యూషనల్ హెడ్ దృష్టిపెట్టాలి. ఈ విషయం రాజ్యాంగమే చెప్పింది. లెజిస్లేచర్ వ్యవస్థను కూడా ముఖ్యమంత్రి ఏవిధంగా అవమానించారో, ఆ విషయాన్నికూడా గవర్నర్ గారికి తెలియచేశాం.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా గవర్నర్ గారు చంద్రబాబుపై ఉన్న కేసుల గురించి, న్యాయస్థానాల్లో జరుగుతున్న విచారణపై స్పందించకూడదు. అదే విషయం ఆయన మాతో చెప్పారు. కానీ ప్రతిపక్షనేతపై పెట్టిన తప్పుడు కేసులు... జరుగుతున్న విషయాలన్నీ తనకు తెలుసునని గవర్నర్ గారు తమతో చెప్పారు.

గవర్నర్ గారికి మేం విన్నవించుకునేది ఏమిటంటే ప్రజలకు సంక్రమించిన రాజ్యాంగ పరమైన హక్కుల్ని, ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన హక్కుల్ని కాపాడమని, ప్రభుత్వ వేధింపుల్ని ఆపాలని, రూల్ ఆఫ్ లా ను కాపాడాలని. మేం చేసిన విజ్ఞప్తుల పై చేయగలిగింది చేస్తానని గవర్నర్ గారు తమతో చెప్పారు. రాజ్యాంగపరమైన, ప్రజా స్వామ్యపరమైన హక్కుల పరిరక్షణ, రూల్ ఆఫ్ లా అమలు అనేది గవర్నర్ పరిధిలో ని అంశమే. వాటిపై ఆయన కచ్చితంగా జోక్యం చేసుకోవాలి. రాజ్యాంగసంస్థల్ని ముఖ్యమంత్రి తన సొంత సంస్థలుగా మార్చుకున్న తీరుని గవర్నర్ గారికి ఆధారాలతో సహా తెలియచేశాం." అని రామకృష్ణుడు తెలిపారు.






**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
  మంగళగిరి
  94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
  నీరుకొండ
  0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
  ఐనవోలు
  0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
  గుంటూరు
  0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
  డా.యంఎ. రెహమాన్
  విజయవాడ
  0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
  డాక్టర్ డి.విశ్వనాధ్
  9032990138

- డా. రహీమ్ బాషా
  హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
  మందడం
  87902 27564

- శాస్త్రి బామ్ ఆయిర్
  మంగళగిరి
  7999959999

- రవికాంత్
  ఐటీ కన్సల్టింగ్
  9908188454

- వీడియో షూటింగ్
  హరీష్
  9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
  నవీన్
  6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
  అమరావతి
  7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
  హైదరాబాద్
  6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
  నవీన్
  9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
  9394139239
  8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
  మంగళగిరి
  0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
  మంగళగిరి
  040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
  తాడేపల్లి
  8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
  రాయపూడి
  గుంటూరు జిల్లా
  08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
  0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
  తాడేపల్లి
  0863-2340678

- యూ యస్ ఎ
  స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్
  001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
  మంగళగిరి
  9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
  మంగళగిరి
  08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
  మంగళగిరి
  789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
  దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
  08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
  మంగళగిరి
  994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
  7793903754
  digitalexponents.in

- నాని స్వీట్స్
  మంగళగిరి
  8374220220
  9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
  ఇబ్రహీంపట్నం
  9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
  ఐనవోలు
  9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
  ప్రెసిడెంట్ చి.రమేష్
  మంగళగిరి
  0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
  ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
  విజయవాడ
  985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
  0891-2763332

- జ్ఞానసందం
  ఐనవోలు చర్చ్
  8790878542

- Centuriaon University
  Rollavaka , AP
  9840015963

- NOVOTEL
  VIJAYAWADA
  0866-6688999

- Crystal Constructions
  GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
  Mangalagiri
  9440662699

- అరవింద స్కూల్
  వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
  మంగళగిరి
  08645-246878

- SPRITS Colleges
  Kadapa
  9848664650

- Sri Venkateswara panbrokers
  Guntur
  0863-2228628

- Bismilla Biryani Point
  Tadepalli
  6300096288

- VIVA School
  Nambur
  0866 668 8999

- K. Satyanarayana Murthy
  Advocate
  High Court of AP
  9849332679

- Adarsha Educational Society
  Visakhapatnam
  0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
  Vijayawada
  09440 162256

- Khaleel Bhai Family Restaurent
  Guntur
  855087555

- Hotel Ilapuram
  Vijayawada
  0866-2575251

- IVY Overseas
  Vijayawada
  73375 55680

- AICA Events
  9133133688

- Lemontree Premier
  Vijayawada
  0866-6919999

- Manipal Hospitals
  Vijayawada
  0866-2469700

- Christian Rights Protection Service of India
  Vijayawada
  79897 88645

- REDEFINE HR
  CHENNAI
  9440 63553

- Eurekha Child
  An AID India Initiative
  Chennai
  89398 20480

- Rushad Opticals
  Mangalagiri
  99667 87654

- Madeena Trading Company
  Vijayawada
  9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan